
ప్రజాశక్తి
మంగళవారం 27 జూన్ 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

'వెలిగొండ' నిర్వాసితులకు

రూ.500 కోట్లు..

- నెల రోజుల్లో మంజూరు చేస్తాం..
- ఏడాది చివరి నాటికి రెండు టన్నెళ్లు పూర్తి చేసి ప్రారంభిస్తాం
- రాష్ట్ర పురపాలక, పట్టణావృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-త్రిపురాంతకం

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు మరో నెల రోజుల్లో రూ. 500 కోట్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణావృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి నాటికి వెలుగొండ రెండు టన్నెళ్లు పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. సోమవారం త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం గ్రామంలో వాటర్ షెడ్ పథకం ద్వారా మంజూరైన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం చెప్పే మాయమాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. నీటి సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తుందన్నారు. పరుగెత్తే నీటిని నడిపించాలని.. నడిచే నీటిని నిలిపి సంరక్షించాలని అన్నారు. ఇందుకోసం వాటర్ షెడ్ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తుందన్నారు. త్రిపురాంతకం మండలంలోని మిట్టపాలెం, లేళ్లపల్లి, రామసముద్రం, దువ్వలి, విశ్వనాథపురం గ్రామాలకు లబ్ధి చేకూరే విధంగా వాటర్ షెడ్ ప్రాజెక్టు రూపకల్పన చేయటం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఐదు సంవత్సరాలలో రూ.11 కోట్ల ఖర్చుతో పనులు జరుగుతాయన్నారు. ఇందులో నీటి నిల్వ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవనోపాధి కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం వాటర్ షెడ్ ▶ 3లో

రెండు గ్రామాలకే ప్యాకేజీలు.!

- 'వెలిగొండ' ప్రారంభానికి వైసిపి నేతల సన్నాహాలు
- నీళ్లు నిలిపేందుకు సుంకేశుల, అక్కచెరువుతాండ నిర్వాసితులకే నిధులు..
- మిగతా వారికి ఎన్నికల తర్వాత ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 12 ముంపు గ్రామాలు.. ఏడు వేల మందికిపైగా నిర్వాసితులు న్నారు. అక్టోబరులో దీన్ని ప్రారంభిస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. వెలిగొండను ప్రారంభించాకే ఎన్నికలకు వెళతామని చెప్పారు. అందుకోసం ఇప్పుడు తక్షణం ఏడు వేల మంది నిర్వాసితులను తరలించాలి. వారికి ప్యాకేజీలు ఇవ్వాలి. పునరావాసం కల్పించాలి. ఇందుకు గానూ రూ.1500 కోట్ల వరకూ నిధులు కావాలి. ఇంత మొత్తంలో నిధులు కష్టంగా ఉన్నందున ఏం చేయాలనే దానిపై దృష్టి సారించారు. తక్కువ నిధులు ఇచ్చి ప్రాజెక్టును ప్రారంభించేందుకు అవ కాశాలు చూశారు. ఇప్పుడు రిజర్వాయర్ నడిబొడ్డున ఉన్న రెండు గ్రామాలను ఖాళీ చేయిస్తే చాలని భావించారు. ప్రారంభానికి తగినట్లుగా కొద్దిపాటి నీటిని తరలించేందుకు ఆలోచనలు చేశారు. రిజర్వాయర్‌కు నీటిని వదిలితే తక్షణం మునిగే ప్రాంతంలో ఉన్న సుంకేశుల, అక్కచెరువు తాండలను ఖాళీ చేస్తే సరిపోతుందనే నిర్ణయానికి వచ్చారు. ఈ రెండు గ్రామాలకు ప్యాకేజీలు ఇచ్చి బయటకు పంపితే మిగతా వారికి ఎన్నికలు తర్వాత ఇవ్వాలని చూస్తున్నారు. పాలకపక్ష నేతల ఆలోచనను నిర్వాసితులు వ్యతిరేకిస్తున్నారు. ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఆ రెండు గ్రామాల్లో సుమారు 2500 ఇళ్లు మాత్రమే ఉన్నాయి. కుటుంబానికి రూ.12.50 లక్షలు ▶ 3లో



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ..

30న కలెక్టరేట్ వద్ద ధర్నా

- అదనపు ఛార్జీలు విధించడాన్ని వెనక్కి తీసుకోవాలి
- స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని ఉపసంహరించుకోవాలి
- విలేకరుల సమావేశంలో వామపక్ష పార్టీల నేతలు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం దుర్మార్గమని, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 30న ఒంగోలు కలెక్టరేట్, అన్ని మండల కేంద్రాలలో జరిగే ధర్నాలో ప్రజలు భాగస్వాములై జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఒంగోలు సుందరయ్య భవన్‌లో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2020 విద్యుత్ సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. గత ఏప్రిల్ మే నెలలో వినియోగదారులకు వచ్చిన విద్యుత్ బిల్లులు వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తును తయారీ చేసే సంస్థలు. బొగ్గు దిగుమతి చేసుకునే వ్యవస్థ అదానీ చేతులలో ఉందన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగించే అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదానీకే అప్పగించే ఆలోచనలో ఉన్నాయన్నారు. ఇదే జరిగితే రానున్న కాలంలో ప్రజలకు విద్యుత్ వినియోగించటం కష్టంగా మారుతుందన్నారు. వినియోగదారుడికి విద్యుత్ షాక్ కొట్టడం కంటే బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతుందన్నారు. వినియోగదారులపై సర్‌ఛార్జీ, ట్రూ అప్ ఛార్జీలు, ఫిక్స్‌డ్ ఛార్జీలు వంటి 5-6 రకాలు ఛార్జీలు వేసి ఇబ్బందులు గురి చేయడం సరికాదన్నారు. ఎస్‌సి కాలనీలలో ఉచిత విద్యుత్ పథకానికి ప్రభుత్వం మంగళం పాడుతోందన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనలో ఉన్నారన్నారు. ప్రజలపై అదనపు ఛార్జీలు విధించడాన్ని వెనక్కి తీసుకోవాలని, స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గృహ ▶ 3లో



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

అమర్తలూరు, భట్టిప్రోలు

ఏఈల సస్పెన్షన్

- కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం
- జగనన్న లేఅవుట్లలో పనులు పెండింగ్ ఉండటంతో చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'జగనన్న లేఅవుట్లలో పనులు రెండున్నరేళ్లుగా ఎందుకు పూర్తి చేయలేదు. అమర్తలూరులో 30 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. భట్టిప్రోలు మండలంలో 42 పనులు పురోగతి లేవు. ఆ రెండు మండలాల ఏఈలను సస్పెండ్ చేయండి.. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపండి' అని అధికారులను కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. జగనన్న లేఅవుట్లు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో భూమి చదును చేసే పనులు సత్వరమే పూర్తిచేయాలని లేకుంటే అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చుండూరు మండలంలో 35 పనులు మంజూరు కాగా 34 పనులు పెండింగ్‌లో ఉండటంతో ఏ.ఇ.కి షోకాజ్ నోటీసు జారీ చేయాలన్నారు. అన్ని మండలాలలో పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. గడిచిన 9 నెలల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారులలో చిత్తశుద్ధి లోపించిందన్నారు. ఇంజినీర్ల నుంచి సరైన ▶ 2లో

కలెక్టర్‌ను కలిసిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలోని వైద్య విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు వారి మానసిక వికాసం, వివిధ అంశాల్లో సాధికారిత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబుకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యత స్వీకరించిన సుధాకర్ బాబు కలెక్టర్ దినేష్ కుమార్‌ను మర్యా పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు కళాశాలకు రాష్ట్రంలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డాక్టర్ బుర్రి తిరుమలరావు,అసిస్టెంట్ డైరెక్టర్ రాజమణి ఉన్నారు

CHANGE OF NAME

I, **BHASKARARAO DASARI**, S/o.**NARASIMHAM DASARI**, R/o. D.no:2-94, Main Near SHARVANI COLD STORAGE, YEDUGUNDLA PADU Village, Maddipadu Mandalam, Prakasam District, -523262, Andhra Pradesh. Have Changed my name to **ASEERVADAM DASARI.** Hereafter my name is known as **ASEERVADAM DASARI.**

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన సొంటి శివ నందిని తండ్రి నాగిరెడ్డి అను నేను 2023 జూన్ నెల 20వ తేదిన గంగవరం వెళ్లేందుకు యర్రగొండ పాలెంలో ఆర్టీసీ బస్టాండ్‌లో నిలబడి ఉన్నాను. బస్సు ఎక్కే క్రమంలో 2016150370 నెంబర్ గల పదో తరగతి ఒరిజినల్ మార్కుల లిస్టు ఉన్న బ్యాగ్ కింద పోయినది. ఎంత వెతికినా బ్యాగ్ కనిపించలేదు. అందులో పదో తరగతి మార్కులిస్టు ఉన్నందున ఎవరికైనా దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
సొంటి శివనందిని, తండ్రి సొంటి నాగిరెడ్డి
గంగవరం గ్రామం, పుల్లలచెరువు మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : **9177714550**

Notice of the day fixed for Settling a Sale Proclaimation

Order 21 rule 66 C.P.C.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 97/2022

ఇన్

ఓ.ఎస్. 36/2020

ఉప్పలపాటి నరసయ్య .... డిహెచ్ఆర్

వర్సెస్

ద్రోణాదుల సుబ్బమ్మ వగైరా .... జెడిఆర్

2వ జెడిఆర్

ద్రోణాదుల అనూష, భర్త: కేశవరావు
వయసు: 25 సం॥లు, హిందూ, వ్యవసాయం
నివాసం: డోర్ నెం: 2-589, గంగవరం గ్రామం, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి, డిహెచ్ఆర్ డిక్రీ బాకీని రాబట్టుకొను నిమిత్తం ఇ.పి. షెడ్యూలు ఆస్తిని వేలం నిమిత్తం దాఖలు చేసినందున, వేలం యెడల 19-7-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 19-07-2023 **వి.శ్రీనివాసరావు**
మార్కాపురం
అడ్వకేట్, మార్కాపురం

గ్రామ పంచాయతీ కార్యాలయం, వింజనంపాడు గ్రామము,
యద్దనపూడి (మం), బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి నెం. **04/2023** **టెండరు ప్రకటన** తేదీ **27-06-2023**

బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామ పంచాయతీల్లో తేది 01-07-2023వ సంవత్సరం నుండి తేది 30-06-2024 సంవత్సరం వరకు ఒక్క సంవత్సర కాలానికి పని చేయుటకు గాను ఈ దిగువ తెలిపిన సిబ్బంది పని చేయుటకు సీలు వేసిన టెండర్లను తేది 2-07-2023 ఉదయం 11.00ఎ గంటల వరకు ఈ దిగువ సంతకం దారు వద్ద గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని వింజనంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదే రోజు అదే ప్రదేశంలో ఉదయం 11.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి గల వారు ఆయా అయిటంకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు పంచాయతీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా వివరములు	చెల్లించవలసిన ధరవాత్తు మొత్తంరూ.
1)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు టర్న్ కాక్, నీటి సరఫరా రోజు కూలిపై పనిచేయుటకు (ఒకరు)	రూ 100/-
2)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు ఎలక్ట్రిషియన్ రోజు కూలిపై పనిచేయుటకు (ఒకరు)	రూ 100/-
3)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు చెరువు కాపలాదారు రోజు కూలిపై పనిచేయుటకు (ఒకరు)	రూ. 100/-

గమనిక:-1. పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు మాత్రమే చెల్లింపులు చేయబడును.
2. టెండర్లకు సంబంధించిన ఏ విషయంలోనైననూ, ఏ న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3. పంచాయతీ కార్యదర్శి గారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

సం/- **మంద్రు తేజశివప్రసాద్,**
పంచాయతి కార్యదర్శి, వింజనంపాడు,
యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం -తూర్పునాయుడుపాలెం
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:**02/2023** **టెండర్ ప్రకటన** తేది : **24-06-2023**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయతీ నందు 2023 – 2024 సంవత్సరమునకు తేది. 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	2	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2023 నుండి 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తి కరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఇత్తడి అరుణకుమారి**, పంచాయతీ కార్యదర్శి
తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం - జయవరం
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:**02/2023** **టెండర్ ప్రకటన** తేది : **21-06-2023**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జయవరం గ్రామ పంచాయతీ నందు 2023 – 2024 సంవత్సరమునకు తేది. 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జయవరం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు జయవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
3.	ఆర్వోప్లాంట్ ఆపరేటర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2023 నుండి 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం/- **డి.కిషోర్‌బాబు,I/C** పంచాయతీ కార్యదర్శి
జయవరం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

ఏఈల సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

సమాధానం రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. పనులు నిలిపివేసిన గుత్తేదారులను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని లేదా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పి.ఆర్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపించడమే కారణమన్నారు. పనులు చేయకుండా, విధులు నిర్వహించకుండా ప్రభుత్వం నుండి వేతనాలు ఎలా తీసుకుంటున్నారంటూ మండిపడ్డారు. మీ విధి నిర్వహణ బాధ్యతలను విస్మరించడం మంచి పద్ధతి కాదన్నారు. చిన్నగంజాం మండలంలో 19 పనులు మంజూరు కాగా 11 పనులు మొదలు కాకపోవడం, 13 కల్వర్టు పనులు ప్రారంభం కాకపోవడంపై ఆరా తీశారు. జగనన్న కాలనీలకు త్రాగునీటి సరఫరా పనులు పూర్తిచేయకపోవడంపై కలెక్టరు రంజిత్ బాషా అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలోని 283 జగనన్న లేఅవుట్లలోకి 235 పనులు మంజూరు కాగా కేవలం 13 పనులు పురోగతి సాధించడం ఏమిటని నిలదీశారు. 214 పనులు ఎందుకు ప్రారంభించలేదని అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామసచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వై.యస్.ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాలు సెప్టెంబరు 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే రూ.33 కోట్ల బిల్లులు విడుదలయ్యాయన్నారు. ప్రభుత్వ భవనాలకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. వేమూరు నియోజకవర్గంలో నిర్మాణ పనులు జాప్యం ఉండరాదన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్ శ్రీధర్, గృహనిర్మాణ శాఖ పి.డి ప్రసాద్, డ్వామా పి.డి శంకర్ నాయక్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - మల్లవరప్పాడు
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:**02/2023** **టెండర్ ప్రకటన** తేది : **25-06-2023**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ నందు 2023 – 2024 సంవత్సరమునకు తేది. 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2023 నుండి 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం/- **షేక్ జరీనా**, పంచాయతీ కార్యదర్శి
మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయము - టంగుటూరు
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్. ఓ.సి ,నెం: 17/2023 తేది: 25-06-2023

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతీ కి 2023-24 సంవత్సరమునకు తేది : 01-07-2023 నుండి 30-06-2024 వరకు ఈ క్రింది షెడ్యూలు తెలిపిన వివరముల ప్రకారము గ్రామపంచాయతీకి కావలసిన మనుషులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు గ్రామ పంచాయతీ కార్యాలయములో తేది: 28-06-2023 మధ్యాహ్నం 2-00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి అదే రోజున సాయంత్రం 4-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. టెండరు షెడ్యూలు ప్రకారం షరతులు, నియమ నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణము చేతనైననూ టెండర్లు వాయిదా వేయుటకు మరియు రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి అధికారము కలదు. మిగతా వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవలెను.

వ.నెం.	టెండరు వివరము.	చెల్లించవలసిన ధరావత్తు
1.	2023-24 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై పారిశుద్ధ్యం నిర్వహించుటకు తేది. 01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు 60 మంది స్వీపర్లు సప్లై చేయుటకు.	ఒక్కొక్కరికి రూ.100/-చొప్పున
2.	2023 - 24 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై తేది. 01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్లను సప్లై చేయుటకు.	ఒక్కొక్కరికి రూ.100/-చొప్పున
3.	2023 -24 సంవత్సరమునకు కాంట్రాక్టుపద్ధతిపై తేది. 01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు ముగ్గురు ఎలక్ట్రీషియన్లను సప్లై చేయుటకు.	ఒక్కొక్కరికి రూ .100/- చొప్పున.
4.	2023 -24 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై తేది.01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు పి.డబ్ల్యు. ఎస్ స్కీంనకు ఫిట్టర్ గా పనిచేయుటకు గాను ముగ్గురిని సప్లై చేయుటకు. .	ఒక్కొక్కరికి రూ. 100/- చొప్పున
5.	2023 -24 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై తేది. 01-07-2023 నుండి తేది.30-06-2024 వరకు బిల్ కలెక్టర్ గా పనిచేయుటకు గాను నలుగురిని సప్లై చేయుటకు.	ఒక్కొక్కరికి రూ. 100/- చొప్పున.

గమనిక: 1. పని సంతృప్తికరముగా లేనియడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.
2. కాంట్రాక్టు ఒక సంవత్సర కాలము అనగా తేది. 01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
3. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి జీతభత్యములు చెల్లించబడును.

సం// **యన్.జగదీష్ బాబు**
పంచాయతీ కార్యదర్శి.
టంగుటూరు గ్రామ పంచాయతీ
ప్రకాశం జిల్లా.

ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

ప్రజాశక్తి-అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపట్టిన పలు కార్యక్రమాలు గురించి అవగాహన, ఆచరణ నిమిత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి చావల కల్యాణి పాల్గొనగా ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసులు అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వ బడిలో చదివే ప్రతి ఒక్కరికీ జెవికె కిట్, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు అదనపు గదులు, మరియు అమ్మ ఒడి లాంటి వాటితో పాటు జగనన్న ఆణి ముత్యాలు పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా వంగపల్లి సుబ్బారావు, వెలసిరి కపర్ది, చందలూరి నారాయణరావు, నీలిసెట్టి పార్ధ సారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకుని మంచి విద్యా ఫలితాలను సాధించాలని కోరారు. అదే విధంగా తల్లిదండ్రులతో చర్చలు జరిపారు. పిల్లల ప్రగతి గురించి అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులు పలు విషయాలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఖాదర్ బాషా, విజయ, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొడవను తగ్గించబోయి.. మృత్యుఒడిలోకి..

జాతీయ రహదారిపై టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

ఇరువురు డ్రైవర్లు గొడవ పడుతుండగా ఆ గొడవను తగ్గించేందుకు ఇద్దరికీ సర్ది చెప్పేందుకు బస్సులో నుంచి దిగిన ప్రయాణికుడు టిప్పర్ ఢీకొని మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బల్లికురవ మండలం వేమవరం గ్రామానికి చెందిన కొక్కెర రమేష్(41) చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు వెళుతుండగా వెనుకవైపు నుంచి వస్తున్న కంటైనర్ వెనుక నుంచి ట్రావెల్స్ బస్సును స్వల్పంగా ఢీకొంది. బస్సు వెనుక భాగం దెబ్బతినడంతో ఇద్దరు డ్రైవర్లు వాహనాలను ఆపి వాదులాడుకుంటున్నారు. ఈ క్రమంలో ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుడు రమేష్ బస్సు దిగి గొడవపడుతున్న ఇద్దరు డ్రైవర్లకు సర్ది చెబుతుండగా వెనకనుంచి వచ్చిన ఓ టిప్పర్ లారీ కంటైనర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనం ముందు ఉన్న రమేష్ కంటైనర్ కిందపడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న టంగుటూరు



మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ ఖాదర్‌బాషా

ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలే దాడికి కారణం: సిఐ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం ఐలవరంలో ఆదివారం శ్రీరామ నాగేంద్రబాబుపై జరిగిన దాడి ఘటనకు కుటుంబ కలహాలే కారణమని, ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేదని వేమూరు సిఐ కె వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మేన కోడలిని వివాహం చేసుకున్నాడనే కారణంతోనే గోళీలు ఆదుకునే నాగేంద్రబాబుపై పప్పుల వెంకటేశ్వరరావు ఇనుప రాడ్డుతో దాడి చేశాడని పేర్కొన్నారు. ముద్దాయిని అరెస్టు చేసి 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి మంగళవారం కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు చెప్పారు.

అనారోగ్యంతో వైద్యుడు నాని మృతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు



మండల కేంద్రం భట్టిప్రోలులో ఎన్నో ఏళ్లగా వైద్యులుగా పని చేస్తున్న తిరువీధుల శ్రీహరి (నాని)(65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన 1995 నుంచి వైద్యులుగా ప్రజలకు సేవలందించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈయన మృతి పట్ల పలువురు వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

హైస్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారం తల్లిదండ్రుల సమావేశాన్ని కన్వీనర్, పాఠశాల హెడ్మాస్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిఎంసి కమిటీ వైస్ చైర్మన్ మధురవాణి అధ్యక్షతన సుమారు 50 మంది తల్లిదండ్రులు సమావేశానికి హాజరయ్యారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు జేవీకే కిట్లు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠ్యపుస్తకాల్లో బై లాంగ్వేజ్ విధానాన్ని, ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్తో ట్యాబులు అందిస్తున్నట్లు తెలిపారు. రుచికరమైన మెనూతో విద్యార్థిని విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సిసిలో బాల బాలికలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ వారు ఈ సంవత్సరం సుమారు రూ.18 లక్షలతో పాఠశాలలను బాగు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ధ తీసుకొని వారి ప్రగతికై పాఠశాలను 15 రోజులకు ఒకసారి సందర్శించాలని కోరారు.

మాదకద్రవ్యాల వినియోగం నేరం

ప్రజాశక్తి-పర్చూరు

హెరాయిన్, కొకెయిన్, బ్రౌన్ షుగర్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలను వినియోగించడం నేరమని పర్చూరు సిఐ ఫిరోజ్ అన్నారు. డ్రగ్స్ వినియోగం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా పర్చూరులో సోమవారం విద్యార్థులతో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. బొమ్మల సెంటర్లో మానవహారంగా ఏర్పడిన విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, వాటిని వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్చూరు సెబ్ ఎస్ఐ శివ రాంప్రసాద్, ఎస్ఐ కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇంకొల్లులో మానవహారం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని ఇంకొల్లు సిఐ వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్, సిబ్బంది పాల్గొన్నారు.

పంట సాగు హక్కు పత్రంపై అవగాహన

ప్రజాశక్తి-పిట్లలవానిపాలెం



పంట సాగుదారుల హక్కు పత్రాల (సిసిఆర్‌సి)పై అవగాహన

పిట్లలవాని పాలెం మండలం అల్లూరు రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ సమిష్టిగా సాగుదారులకు పంట సాగు హక్కు పత్రం (సిసిఆర్‌సి)పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సర్పంచ్‌లు మంతెన గంగరాజు, ఉప్పు చెంచులక్ష్మి మాట్లాడుతూ భూమిలేని వాస్తవ సాగుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ శాఖ వారు అందించే వివిధ ప్రయోజనాలను పొందాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ సుదర్శనరావు మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డు ఉపయోగాలను రైతులకు వివరించారు. అనంతరం ఈ కార్డు తీసుకోవటానికి కావలసిన పత్రాలు అయినా పొలం యజమాని పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, సాగుదారుడు ఆధార్ కార్డు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో అప్లికేషన్ ఫామ్ నింపి గ్రామ రెవెన్యూ అధికారిని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను గాని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మాజీ గ్రామ సర్పంచ్ ప్రకాష్, గ్రామ రెవెన్యూ అధికారి సుబ్బారావు, గ్రామ సచివాలయం కార్యదర్శి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ దీప్తి, గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యం: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీస్, సెబ్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని బాపట్ల రైల్వే స్టేషన్ సమీపంలోని సూర్యకాళీ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించి గడిచిన ఆరు నెలల కాలంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు చేస్తున్న వారిపై 29 కేసులు నమోదు చేసి 604 కేజీల గంజాయిని సీజ్ చేశారు. ఈ 29 కేసులతో సంబంధం వున్న మొత్తం 126 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి సంబంధిత కేసులలో నిందితులుగా ఉండి వారి ప్రవర్తన మార్చుకోని నలుగురు వ్యక్తుల పై పీడీ చట్టం ప్రయోగించినట్లు తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో కట్టడి చేసి యువతను మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా వారికి అవగాహన కల్పించడానికి "సంకల్పం" కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా సుమారు 27 కళాశాలలో నిర్వహించినట్లు తెలిపారు.

30న కలెక్టరేట్ వద్ద ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

వినియోగానికి స్మార్ట్ మీటర్లు బిగించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2020 విద్యుత్ సంస్కరణలను బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు 11 రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా, ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి వీటిని అమలు చేస్తున్నారన్నారు. బషీర్‌బాగ్ ఉద్యమం తర్వాత విద్యుత్ చార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వాలు సాహసించలేదన్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన విరమించకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే వైసిపికి పడుతుందని ఆయన హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేయటమే రాష్ట్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని. చార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఎస్ లలితకుమారి మాట్లాడుతూ వ్యవసాయం మీటర్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎంఎస్ సాయి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ పాల్గొన్నారు.

'వెలిగొండ' నిర్వాసితులకు రూ.500 కోట్లు..

(మొదటిపేజీ తరువాయి)

పథకం ద్వారా 313 మంది రైతులకు మంజూరైన 127 తైవాన్ స్ప్రేయర్‌లు, 10 గొర్రులు, 84 టార్పాలిన్ పట్టలు, ఒక్కొక్క యూనిట్‌కు 35 చొప్పున 87 యూనిట్ల నీళ్ల పైపులు, 3 నాగళ్ళు, 2 గుంటక బ్లేడ్లు పంపిణీ చేశారు. ఇందులో 20 శాతం లబ్ధిదారుల వాటాగా, ఎస్సీ, ఎస్టీలు 10 శాతం చెల్లించగా మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి, జడ్పిటిసి మాకం జాన్‌పాల్, వాటర్ షెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాలకే ప్యాకేజీలు.!

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు అవసరమైన నిధులను విడుదల చేయించి పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. వాస్తవానికి 7 వేల మందికి పైగా నిర్వాసితులున్నారు. అందరూ ప్యాకేజీల కోసం ఎదురుచూస్తున్నారు. జూన్‌లో నిధులు వస్తాయని ఇప్పటివరకూ చెప్పి కాలం వెళ్లదీశారు. నిధులు రాలేదు. ఇప్పుడు ప్రాజెక్టును ఏదో రకంగా ప్రారంభించాలనే పట్టుదలతో ఉన్నారు. నిర్వాసితులను రిజర్వాయర్‌లోనే పెట్టి ప్రారంభిస్తే ఫలితం రైతులకా? ఎన్నికల్లో వైసిపికా? అనేదీ ఆలోచించాలి. నిర్వాసితులను నీళ్లలో ముంచడం తప్ప మరో ఆలోచన కాదంటున్నారు. నిర్వాసితులకు ఎన్నికల తర్వాత ప్యాకేజీలు అంటే నమ్మడం లేదు. నీళ్లలో ఉండలేక అనివార్యంగా డబ్బులు ఇచ్చినా ఇవ్వకపోయినా అక్కడ నుంచి బయటకు రావాల్సిందే.. అంటే ఏళ్ల తరబడి నిర్వాసితులు ప్యాకేజీల కోసం తిరగాల్సిందే.. అనేక ప్రాజెక్టుల్లో ఇదే జరిగింది. వెలిగొండ నిర్వాసితులను ఇప్పుడు ఇదే రకంగా రోడ్డు పాలు చేయనున్నారా? ప్యాకేజీలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కొద్దిమందికే ఇచ్చి మిగతావారిని అక్కడే ఉంచుతారా? దీనికి వైసిపి నేతలే సమాధానం చెప్పాల్సి ఉంది. ప్యాకేజీలు అందరికీ ఇచ్చాకే తరలిస్తామని.. నీళ్ల నింపుతామని నిన్నటి వరకూ చెబుతూ వచ్చిన వైసిపి నేతలు ఇప్పుడు అడ్డదారుల్లో ఆలోచించడం సరికాదని నిర్వాసితులు హెచ్చరిస్తున్నారు. నిర్వాసితులందరికీ ప్యాకేజీలు, పునరావాసం ఇచ్చాకే నీళ్లు విడుదల చేయాలని నిర్వాసితుల పోరాట కమిటీ నేత గాలి వెంకటరామిరెడ్డి కోరారు. ఎన్నికల్లో లబ్ది కోసం కాకుండా నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఆలోచించి.. చర్యలు తీసుకోవాలన్నారు.

స్పందన అర్జీలు తక్షణమే పరిష్కరించాలి: జెసి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందనలో వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టరు చామకూరి శ్రీధర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. కొన్నింటికి జిల్లా సంయుక్త కలెక్టరు తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మరికొన్నింటిని పరిశీలన, విచారణకు ఆదేశించారు.

జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో వచ్చే అర్జీలకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టరు తెలిపారు. జెసిలో 21 అర్జీలు రాగా పెండింగ్‌లో మరికొన్ని ఉన్నాయన్నారు. దేవదాయ శాఖలో 14 అర్జీలు, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ శాఖలో 12, వివిధ శాఖల్లో పదుల సంఖ్యలో అర్జీలు పెండింగ్‌లో ఉండడంపై అధికారులను ప్రశ్నించారు. గడువులోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. స్పందన పోర్టల్లో 41 అర్జీలు పునరావృతం కావడంపై ఆరా తీశారు. ఆర్అండ్‌బిలో-4, విద్యుత్ శాఖలో-3, వ్యవసాయ శాఖలో-3, సర్వే ల్యాండ్స్


స్పందన అర్జీలను పరిశీలిస్తున్న జెసి శ్రీధర్

రికార్డ్స్‌లో-2, ఆర్‌డబ్ల్యుఎస్ లో-2, వివిధ శాఖల్లో మరికొన్ని పునరావృతం అయ్యాయని అన్నారు. వాటిపై దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

వ్యవసాయ సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నందున విత్తనాల నాణ్యతా ప్రమాణాలను అధికారులు పరిశీలించాలని జిల్లా సంయుక్త కలెక్టరు శ్రీధర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. పౌర సరఫరాల శాఖలోని ఉప తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. కొన్ని ప్రాంతాలలో వాలంటీర్లు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని జాయింట్ కలెక్టరు చెప్పారు. సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. 3 పేజీల ప్రశ్నావళిని ప్రతి ఇంటి వద్ద వాలంటీర్లు చదివి ప్రజలకు వినిపించాలన్నారు. ప్రజల అవసరాలను వాలంటీర్లకు ఇచ్చిన ఫోన్‌లోని యాప్‌లో నమోదు చేయాలన్నారు. తదుపరి ఆ వివరాలను సచివాలయాల నుంచి ఏపి సేవా పోర్టల్‌లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా నమోదు చేయాలన్నారు. ప్రజల గృహాల సందర్శన, వారి అవసరాల నమోదు ప్రక్రియ కనీసం 25శాతం ఉండేలా వాలంటీర్లు పని చేయాల్సి ఉందన్నారు. నవరత్నాలు అర్హులైన ప్రజలందరికీ పారదర్శకంగా అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలను ప్రజలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ కె లక్ష్మీశివజ్యోతి, బాపట్ల ఆర్‌డిఓ జీరవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోటరీకి అవార్డుల పంట

పలువురికి పురస్కారాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

సామాజిక సేవల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఆంధ్రా రీజియన్ పరిధిలో 27 బెస్ట్ అవార్డులు మార్టూరు రోటరీ క్లబ్ కైవసం చేసుకుంది. రోటరీ జిల్లా పరిధిలోని 113 క్లబ్‌లలో తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాలు, ఆంధ్రాలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు రోటరీ పరిధిలోని క్లబ్‌లలో మార్టూరు రోటరీ క్లబ్ వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించి అత్యధిక అవార్డులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. స్టార్ క్లబ్ ఆఫ్ ది ఇయర్ 2022-2023 సంవత్సరానికి ఆంధ్ర తెలంగాణలో ఉన్న పెద్ద రోటరీ క్లబ్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు స్టార్ క్లబ్‌గా గుర్తింపు పొంది బెస్ట్ క్లబ్ అవార్డును కైవసం చేసుకుంది. గుంటూరు శ్రీ కన్వెన్షన్‌లో రోటరీ నిర్వహించిన అదుర్స్ కార్యక్రమంలో రోటరీ 3150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు కొర్రపాటి ఖాజారావు, కుర్రా వెంకటరామయ్య ఆధ్వర్యంలో సభ్యులకు అవార్డులు ప్రదానం చేశారు. మార్టూరులో రోటరీ క్లబ్ ప్రారంభించిన నాటి నుంచి సామాజిక సేవలలో ముందుంటూ రోటరీ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన జాష్టి వెంకట మోహనరావుకు అవుట్ స్టాండింగ్ రోటేరియన్ అవార్డుని ప్రత్యేకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 2023-24 రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్షులు తాళ్లూరి సాంబ శివరావు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, షేక్ ఖాజా హుస్సేన్, బసవ రాములు, చెరుకూరి అంజిబాబు, కందిమళ్ల రవి బాబు, ఎం ఈశ్వరప్రసాద్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

పర్చూరు: రోటరీ క్లబ్ జిల్లా కార్యవర్గం గుంటూరు శ్రీ కన్వెన్షన్‌లో అవార్డ్స్ నైట్ కార్యక్రమం నిర్వహించి గత సంవత్సరకాలంలో పర్చూరు రోటరీ క్లబ్ చేసిన సేవలను గుర్తిస్తూ మొత్తం 32 సేవ పురస్కారాలు అందజేసింది. ఆంధ్ర రీజన్లో ఉత్తమ క్లబ్ గాను, ఉత్తమ ప్రెసిడెంట్ గా


రోటరీ గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న సభ్యులు

నాగభైరు శ్రీనివాసరావుని ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. రోటరీ సీనియర్ సభ్యుడు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ సేవలకు రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ ఎవెన్యూస్ ఆఫ్ సర్వీస్ అవార్డుతో సత్కరించారు. క్లబ్ నుంచి 45 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా అధ్యక్షుడు తాళ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్చూరు క్లబ్ చేసిన సేవలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించిన తీరు అందరికీ ఆదర్శమని తెలిపారు. తృతీయ కార్యదర్శిగా పంబి సదానందరెడ్డికి అవార్డు లభించింది.

ఇంకొల్లు రూరల్: గుంటూరులో జరిగిన రోటరీ జిల్లా 3150 (2022-23కు) అవార్డులు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఇంకొల్లు రోటరీక్లబ్‌కు అవార్డుల పంట పండింది. క్లబ్‌కు మొత్తం 12 అవార్డులు లభించాయి. ఉత్తమ కార్యదర్శిగా కరి కమలేశ్వరరావు ఆర్థిక, సామాజిక, అభివృద్ధి కార్యక్రమములలో ద్వితీయ స్థానాన్ని, ఉత్తమ క్లబ్ విభాగంలో తృతీయ స్థానం, అవయవదాన విభాగంలో ప్రత్యేక అవార్డు వరించింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భవనం అంజిరెడ్డి, కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి వంకాయలపాటి శ్రీమన్నారాయణలను క్లబ్ సభ్యులు అభినందించారు.

డాక్టర్ బాబురావుకు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు

చీరాల: చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబురావు ఉత్తమ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును పొందారు. గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ హాలులో అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద క్లబ్ లలో ఉత్తమ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు మెగాస్టార్ క్లబ్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో పాటు 18 ఉత్తమ సేవ పురస్కారాలను చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబురావు జిల్లా గవర్నర్ తాళ్లపాక రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా అవార్డులు ధృవపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో అభినందనీయం అని మరిన్ని కార్యక్రమాల తో రోటరీ సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారు కోరారు. రోటరీ క్లబ్ నుంచి సుమారు 32 మంది సభ్యులు అవార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో బాల వెంకటేశ్వరరావు, సుభాషిణి గుర్రం రాఘవరావు, డివి సురేష్, శంకరరెడ్డి, వంగర పూర్ణచంద్రరావు, ఆలపాటి మధుసూదనరావు, పలువురు రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబురావు

ఓటర్ల తొలగింపులో వాలంటీర్ల ప్రమేయం వద్దు: టిడిపి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఓటర్ల తొలగింపులు, చేర్పులలో వాలంటీర్ల పాత్ర ఉండరాదని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ టి నిరంజన్ బాబుకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఇచ్చిన లేఖను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. వాలంటీర్ల ప్రమేయం ఉండరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్నిచోట్ల వాలంటీర్ల



తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రమేయంతోనే జరుగుతున్నాయని, దీనిని నిర్మూలించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. బిఎల్‌ఓలు ఈ విషయంపై నియమ నిబంధనల ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లాది రామకృష్ణ, పిట్టు శ్రీనివాసరెడ్డి, ఎంఆర్‌కె మూర్తి, నాగుల పున్నారావు, రావూరి అప్పయ్య, మోర్ల సీతారామయ్య, ఈఊరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'లా నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'వైఎస్ఆర్ లా నేస్తం' కార్యక్రమాన్ని జూనియర్ లాయర్లు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోరారు. సోమవారం వైఎస్ఆర్ లా నేస్తం కార్యక్రమాన్ని తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జూనియర్ న్యాయవాదులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జూనియర్ న్యాయవాదులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా నిలదొక్కుకోవడానికి నెలకు 5వేల రూపాయల వంతున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ లా నేస్తం కింద ఈ సంవత్సరానికి 2,677 మందికి రూ.6.12 కోట్లు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్ దిబోరా, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తిస్తున్నాం: తహశీల్దారు

ప్రజాశక్తి-కొల్లూరు

పథకాల అమల్లో అర్హులైన వారిని గుర్తిస్తున్నట్లు తహశీల్దారు శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని అనంతవరంలో గడప గడపకూ ప్రభుత్వ సేవలు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సచివాలయం సిబ్బందితో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ప్రభుత్వం పథకాలు అందని వారిని గుర్తించి తక్షణమే వారికి పథకాలు అందేలా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి కూడా పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ప్రతి 14 రోజులకు ఒకసారి వేతనాలు అందించాల్సి ఉండగా 6 వారాలైనా చెల్లించలేదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల నాయకులు బి అగస్టీన్ మాట్లాడుతూ ఏరోజుకారోజు కూలి చేసుకుని జీవించే కార్మికులకు వేతనాలు సకాలంలో అందించకపోతే ఏ విధంగా జీవిస్తారని ప్రశ్నించారు. ఉపాధి పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కూలీలు ఉన్నారు.

యువకుడిని పరామర్శించిన ఆనందబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో ఓ యువకుడిపై పంచాయతీ ఉప సర్పంచ్ ఇనుప పలుగుతో దాడి చేసిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీరామ నాగేంద్రబాబు అనే యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని క్రితం ప్రేమించి వివాహం చేసుకున్నాడు. దీంతో యువతి మేనమామ పప్పల వెంకటేశ్వరరావు నాగేంద్రబాబుపై కక్షగట్టి ఆదివారం గ్రామంలోని దళితవాడలో గోళీల ఆట ఆడుతుండగా వెనకనుంచి పలుగుతో తలపై కొట్టటంతో అక్కడికక్కడే కుప్పకులాడు. దీంతో గ్రామస్తులు చికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ అంబటి చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా క్షతగాత్రుడిని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వైద్యశాలలో పరామర్శించారు. గాయపడ్డ యువకుడు టిడిపి క్రియాశీల కార్యకర్త అని, అతనిపై కావాలనే వైసీపీ నాయకుడు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు దాడి చేశాడని మంత్రి ఆరోపించారు.

నాగిరెడ్డికి కృష్ణచైతన్య నివాళి

ప్రజాశక్తి-సంతమాగులూరు


నివాళి అర్పిస్తున్న కృష్ణ చైతన్య

ఏలూరు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన విప్పల నాగిరెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. విప్పల నాగిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించడంతో, సోమవారం ఏల్చూరు గ్రామంలో నాగిరెడ్డి పెద్దకర్మ సందర్భంగా కృష్ణ చైతన్య పాల్గొని నాగిరెడ్డి చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ కన్వీనర్ చింతా రామారావు, ఆలూరి శ్రీనివాసరావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాయమ్మ కుటుంబానికి

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.కల్పన

- కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టంగుటూరు మండలం రావివారిపాలెంలో విధి నిర్వహణలో హత్యకు గురైన అంగన్‌వాడీ వర్కర్ సవలం హనుమాయమ్మ కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.కల్పన డిమాండ్ చేశారు. హనుమాయమ్మ కుంటుబానికి న్యాయం చేయాలని కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న సవలం హనుమాయమ్మను ఈనెల 5న సవలం కొండలరావు అనే వ్యక్తి ట్రాక్టర్‌తో ఢీకొట్టి అతి దారుణంగా హత్యచేశాడన్నారు. ఘటన జరిగి 20 రోజులు దాటినా నిందితులను అరెస్టు చేయలేదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు టి.రాము మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సర్వీసు చేస్తే చనిపోతే కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. శ్రామిక మహిళలకు కనీస వేతనాలు, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, మంచినీళ్ళు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, క్రెచ్, మెస్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోజెస్, ప్రశాంతి, మాధవి, లక్ష్మి, సుజాత, బాలకోటయ్యి కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, మృతురాలి బంధువులు



నిరసన తెలుపుతున్న నాయకులు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-దర్శి

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోర్రుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రంగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై 6 రకాల విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. వాటిని వెంటనే తగ్గించాలన్నారు. సీనియర్ నాయకుడు సందు వెంకటేశ్వరరావు గతంలో నెలకు రూ. 200 వచ్చే కుటుంబానికి రూ. 500 నుంచి 600 వరకూ విద్యుత్ బిల్లులు వచ్చినట్లు తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించేంతవరకు సిపిఎం పోరాడుతుందన్నారు. అనంతరం తహాశీల్దారు వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెవి.పిచ్చయ్య, నారాయణ, నాగేశ్వరరావు, సామ్యేలు, వెంకయ్య, పుల్లయ్య, కోటేశ్వరరావు, రంగనాయకులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు

పాదయాత్రకు సంఘీభావ నిధి సేకరణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

సిపిఎం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు పాదయాత్రకు సంఘీభావ నిధిని సోమవారం సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయి బడ్జెట్ విడుదల కోసం, ముంపు గ్రామాల ప్రజల హక్కులు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు, సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా బి.వెంకట్, ప్రజాసంఘాల నాయకులు ఈ నెల 20 నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర వచ్చే నెల 4న విజ యవాడలో ధర్నా చౌక్ వద్ద చేరు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కత్తి ఏబు, కమిటీ సభ్యులు గురునాథం, రాములు, వ్యవసాయ కార్మిక సంఘం, ఉపాధి కూలీల


నిధి సేకరణలో నాయకులు

సంఘాల నాయకులు మత్తయ్య, కొండయ్య, రైతునాయకులు నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **కొండపి :** పోలవరం పోరుకేకకు సంఘీభావంగా సిపిఎం నాయకులు నిధి సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కెజి.మస్తాన్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి.శ్రీనివాసరావు నాయకత్వంలో ఈ నెల 20 నుంచి వచ్చేనెలా 4 వరకూ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్ర నిర్వహణకు సంఘీభావ నిధి వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల పెదపేతురు, ఎస్.ఏసుదాసు, మల్లెల చిన్నపేతురు, శేఖర్‌రెడ్డి, వెంకటరావు, కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.


రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

'వంకాయలపాటి'కి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కళామిత్రమండలి (తెలుగు లోగిలి) మరియు నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం సంయుక్త నిర్వహణలో స్థానిక ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో డాక్టర్ వంకాయలపాటి రామకష్ణ సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె. అంకమ్మరావు ఆధ్వర్యంలో నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు మాట్లాడుతూ వంకాయలపాటి రామకష్ణ ఎన్‌టిఆర్ కళాపరిషత్తుకు అందించిన సేవలు తాను జీవితంలో ఎన్నడూ మర్చిపోలేనని తెలిపారు. ఆయన లేకపోవడం సాహిత్య, కళారంగాలకు తీరని లోటు అని అన్నారు. అనంతరం రామకష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు మహిళా భ్యుదయ సమితికి బియ్యం బస్తాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, తేళ్ల అరుణ, రామకష్ణ సతీమణి జయలక్ష్మి, కుమార్తె హిమబిందు, శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

విత్తనాలు సిద్ధం చేయాలి : ఎఒ

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఖరీఫ్-2023 ప్రణాళిక ప్రకారం రైతులకు విత్తనాలు సిద్ధంగా ఉండాలని ఎఒ జి.వెంకటస్వామి తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లా డుతూ నెలాఖరులోపు ఇకెవైసి పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, గ్రామపెద్దలు బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, రైతు నాయకులు వెంగళరెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్

ప్రజాశక్తి-సిఎస్.పురం

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. సిఎస్.పురం సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నదని తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి పథకాల ద్వారా సహాయ, సహకారాలు అందించి ఆదుకుంటుందన్నారు. నిరంతరం ప్రజాసంక్షేమం కోసం కషి చేస్తున్న ఏకైక సిఎం జగన్మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు రాని వారు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులకు పథకాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాసులు, వైసిపి మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు డి.జయరెడ్డి, పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డి, ఇర్లా వీరాంజనేయులు, బత్తుల దేవరాజు. డిజి.పేట ఎంపీటీసీ ఎం.గురవయ్య, మండల యూత్ అధ్యక్షులు బి.అటెలయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి

ప్రకాశం-దర్శి

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి.ప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగంలో బాధ్యతలు, విధులు, హక్కులు కల్పించారని వాటిని గురించి తెలుసుకుని క్రమశిక్షణతో చదవాలన్నారు. ప్రతి విద్యార్థి కక్షలు లేకుండా సేవాధృక్పదంతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి, న్యాయవాదులు చెన్నకేశవులు, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు. **కనిగిరి :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషిచేద్దామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమరవాణకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయసేవాధికారి సంస్థ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ, గుడ్‌హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ సంస్థ డైరక్టర్ రమేష్‌బాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్‌పి ఆధ్వర్యంలో...

మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక


గిద్దలూరులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

దినోత్సవాన్ని పురస్కరించుకొని డిఎస్‌పి రత్నాకరం రామరాజు, సిఐ శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పించారు. **పొదిలి :** మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెబ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఖాజా మోహిద్దీన్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ కె.మల్లికార్జున, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర, పోలీస్, సెబ్, సచివాలయం మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **గిద్దలూరు :** యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఆదర్శ బిఇడి కాలేజ్‌లోని బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కౌమార దశలో యువత గంజాయి, గుట్కా, ఖైని, మత్తు పానీయాలకు అలవాటుపడి నేరస్తులుగా తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తిరుమల ప్రసాద్, ఎం.పిచ్చయ్య యాదవ్, సుధీర్ కుమార్, బిలావత్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ బి.వెంకటేష్ నాయక్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. **కంభం రూరల్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వాసవీ విద్యా సంస్థ,హాండ్స్ ఆఫ్ కంపెషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం కలిగే నష్టాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌ఐ వి.నాగ మల్లేశ్వరరావు, వాసవీ విద్యా సంస్థల కరస్పాండెంట్ గోళ్ళ సుబ్బరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని చిన్నారికట్ల రైతు భరోసా కేంద్రంలో ఎంపిపి మూరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు చేతుల మీదుగా రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా రైతులకు కందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ ప్రసన్న, రంగలక్ష్మి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, ఎంపీటీసీ ధనలక్ష్మి ,రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి -అర్ధవీడు

అంబేద్కర్ గురుకులం పాఠశాలలో జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుతులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చెన్ను విజయమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంపిపి మేడూరు వెంకట్రావు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

66 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని అనకర్లపూడి, పెరిదేపి, మిట్టపాలెం, ముప్పరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 792 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 726 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 66 బేళ్లను తిర్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.245, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.237.63 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మండలంలోని ఈదుమూడి సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు గహసారథులకు వైసిపి సీనియర్ నాయకుడు కూనం పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల జెసిఎస్ కన్వీనర్ కె. సుధాకర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం విధి విధానాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచి బోలే లక్ష్మి, వైసిపి నాయకులు పాలేటి నాగేశ్వరరావు ,ఎంపీటీసీ రమ్య ,సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి మద్దిపాడు

జగనన్న విద్యా కానుక ప్రతి విద్యార్థికి అందాలని ఒంగోలు డివిజన్ డివైఇఒ అనిత రోజ్‌రాణి తెలిపారు. మండల పరిధిలోని ఇనమనమెల్లూరు జడ్‌పిహెచ్‌ఎస్‌లో పేరెంట్స్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఇఒ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డిక్షనరీ ఉపయోగించుకునే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు ఎంఇఒ ఈమని రమణయ్య, పాఠశాల హెచ్‌ఎం నాగ కళ్యాణి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలానికి దారి చూపాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

తమ పొలానికి దారి లేదంటూ... ఎప్పటి నుంచో రాకపోకలు సాగిస్తున్న ఆ మార్గాన తమను వెళ్లనీయకుండా ఇరువురు వ్యక్తులు అడ్డుకుంటున్నారని మండల పరిధిలోని బోడపాడు గ్రామానికి చెందిన ఎ.మరియదాసు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వివరాలతో కూడిన అర్జీని గ్రీవెన్స్‌లో అందించారు. ప్రస్తుత దారికి ఇనుప కంచె కూడా వేసినట్లు చెప్పారు. దీంతో తమ పొలానికి దారి లేకుండా పోయిందన్నారు. తాము వ్యవసాయం ఎలా చేసుకోవాలని, జీవనం గడిచేది ఎలా అంటూ వాపోయాడు. బాధితులకు న్యాయం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.

రైల్వేస్టేషన్ రోడ్డు బాగుపడేదెన్నడు..?

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం రైల్వే స్టేషన్ రోడ్డు ఇప్పట్లో బాగుపడుతుందనే నమ్మకం ప్రయాణికులు, వాహన చోదకుల్లో సన్నగిల్లింది. మార్కాపురం నుంచి రైల్వే స్టేషన్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వందలాది ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇదే మార్గాన రాకపోకలు సాగిస్తుంటాయి. పొదిలి, ఒంగోలు ప్రధాన రహదారి కూడా ఇదే. మార్కాపురం పట్టణంలోని రేడియో స్టేషన్ నుంచి డ్రైవర్ కాలనీ దాటిన తరువాత జాతీయ రహదారి-565లో కలిపే 'వై జంక్షన్' వరకు ఒకటిన్నర కిలో మీటరు దూరం మాత్రమే ఉంది. రహదారి మధ్యలో చెరువు కట్ట ఉంది. చెరువు కట్టపై రహదారి దెబ్బతింది. అడుగుకో గుంత ఏర్పడింది. ఇటీవల వర్షాలతో పూర్తిగా దెబ్బతింది.



అధ్వానంగా తయారైన రోడ్డు

అక్కడక్కడా గుంతలకు ఆర్అండ్‌బి అధికారులు కంకరపొడితో పూడ్చి మమ అనిపించారు. ఇదిలా ఉండగా రహదారికి ఇరువైపులా చిల్లకంప చెట్లు దట్టంగా పెరిగాయి. మలుపుల వద్ద వాహనాలు కనిపించడం లేదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చెరువు కట్ట రోడ్డు ఆసాంతం ట్యాంక్‌బండ్ నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. వైసిపి ప్రభుత్వంలో రూ. 22 కోట్లు మంజూరైనట్లు ప్రకటించినా ఆ తరువాత ఆ నిధులు దేనికి మలిపారో తెలియలేదు. తర్వాత రహదారి నిర్మాణానికి రూ. 11 కోట్లు మంజూరు చేశారు. పనిని దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎవరో కానీ.... మార్కాపురం వైపు నేటికీ కన్నెత్తి చూడలేదు. టెండరు దక్కించుకుని సంవత్సరాలు గడిచినా రహదారి పనులు మాత్రం చేపట్టలేదు. ఆర్అండ్‌బి అధికారులు సైతం ఈ రహదారి నిర్మాణ విషయంలో ఏమి తేల్చలేకున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రహదారి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-కొండపి



మాట్లాడుతున్న కెజి. మస్తాన్

ధరలు పెంచమని ఇచ్చిన హామీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించి సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి కెజి.మస్తాన్, న్యూడెమోక్రసీ ఎంఎల్ పార్టీ జిల్లా కోశాధికారి వై.చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్.లక్ష్మి తెలిపారు. సిపిఎం, సిపిఐ , సిపిఐ ఎంఎల్ న్యూడెమెక్రసీ ఆద్వర్యంలో సిపిఐ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలకు భారం మోపుతుందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ ఈనెల 30న తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలపనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తహశీల్దారుపై చర్య తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు కనిగిరి ఆర్‌డిఒ అజయ్‌కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుపిఎ-1 ప్రభుత్వ హయాంలో హక్కు చట్టాన్ని వామపక్షాల సహకారంతో నాటి ప్రభుత్వం ప్రజలకు రక్షణగా తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం, అధికారులు ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం లేదన్నారు. రెవెన్యూ పరిధిలో పేదలకు సంబంధించిన భూహక్కు పత్రాలను చట్ట ప్రకారం అందించాల్సి ఉందన్నారు. అయితే అధికారులు పాలకవర్గంతో కుమ్మక్కై రికార్డులు మార్పిడి చేస్తున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు కోరితే స్పందించడం లేదన్నారు. సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మంత్రి సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



మంత్రిని సన్మానిస్తున్న కాలనీ వాసులు

యర్రగొండపాలెం లోని ఎస్‌టి కాలనీ వాసులు నాలుగు దశాబ్దాలుగా రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సమస్యలను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పరిష్కరించారు. అందులో భాగంగా కాలనీ వాసులు యర్రగొండపాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయానికి సోమవారం వెళ్లారు. మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శాలువలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ త్వరలోనే రహదారిని కూడా సిమెంటు రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-టంగుటూరు



కేక్ కట్‌చేసిన అశోక్‌బాబు దంపతులు

మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నారు. గడప గడపకూ కార్యక్రమంలో అశోక్‌బాబు ఇప్పటి వరకూ 95 వేల గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు భారీ కేకును కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల పరిధిలోని వైసిపి శ్రేణులు కారుమంచి గ్రామానికి విచ్చేసి వరికూటి అశోక్ బాబు - లక్ష్మీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అశోక్‌బాబు గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, వైసిపి సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి, మల్లవరపు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ

కారుమంచి గ్రామానికి చెందిన సంగా వెంకమ్మ, రామకష్ణయ్య వినికిడి సమస్యతో బాధపడుతున్నారు. బాధితులు తమ సమస్య గురించి కారుమంచి గ్రామ మాజీ సర్పంచి ఆనం సత్యనారాయణ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. సామాజిక సేవకులు మన్నం వెంకయ్య ఆధ్వర్యంలో బాధితులకు వినికిడి యంత్రాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అశోక్ బాబు, మన్నం వెంకయ్య, అధికారులకు కతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్ఐలకు సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



ఎస్ఐలను సన్మానిస్తున్న నాయకులు

పెద్దదోర్నాల ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన శ్రీనివాసరావు, నూతన ఎస్ఐగా విధుల్లో చేరిన అంకమరావును వైసిపి నాయకులు సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుమ్మా యల్లేష్, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,ఒంటేరు నాగేశ్వరరావు, చంద్రకాంత్ నాయక్, గాలెయ్య, కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న గాలి వెంకటరామిరెడ్డి

మార్కాపురం మండలం రాయవరం పరిధిలో ప్రభుత్వ భూమిని అక్రమార్కులకు హక్కులు కల్పించినట్లు సిపిఎం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి ఆరోపించారు. రాయవరం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 128/6, 135/1లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. దాన్ని మార్కాపురం పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి అక్రమంగా హక్కులు కల్పించినట్లు చెప్పారు. ఆ హక్కులను రద్దు చేయాలని, అదే భూమిలో పేదలకు జగనన్న కాలనీ నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడదాం..

పోలీసుల ఆధ్వర్యంలో పలుచోట్ల విద్యార్థుల ర్యాలీలు, సమావేశాలు

ప్రజాశక్తి-పంగులూరు

'మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.. వాటిని అరికడదాం.. మాదక ద్రవ్యాల పట్ల యువతకు అవగాహన కలిగించి, చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదాం" అంటూ రేణింగవరం ఎస్ఐ ముప్పవరంలో హైస్కూల్ విద్యార్థుల చేత సోమవారం ప్రమాణం చేయించారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మండలంలోని ముప్పవరం పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాలలో, ఎస్ఐ తిరుపతిరావు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రమాణం చేయించారు. మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన యువత చెడుమార్గాల వైపు పయనిస్తుందని, దీనివలన వారి జీవితాలు నాశనం అవటంతో పాటు, దేశ సంస్కృతి సాంప్రదాయాలు, ఆర్థిక వ్యవస్థ కూడా సర్వనాశనం అవుతుందని ఎస్ఐ తిరుపతి రావు అన్నారు. అనేకమంది విద్యార్థులు మాదక ద్రవ్యాల వల్ల బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, భారత పౌరులుగా ఈ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అందుకు యువతలో అవగాహన కల్పించి భారతదేశాన్ని మాదక ద్రవ్యాల నిర్మూలన దేశంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన కోరారు. ఇందుకు అనుగుణంగా విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. మండలంలో ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు సమాచారం వచ్చినా, రవాణా చేసిన సమాచారం వచ్చినా, మాదకద్రవ్యాలు కలిగి ఉన్నా, మాదక ద్రవ్యాలు అమ్ముతున్నా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి మీద పీడి యాక్టు ఓపెన్ చేసి సెంట్రల్ జైలుకు పంపిస్తామని ఎస్ఐ తిరుపతిరావు హెచ్చరించారు. ప్రజలంతా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వీటి గురించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపల్లె: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పలుచోట్ల సోమవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల దుష్ప్రభావాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువత, ప్రజలకు అవగాహన కల్పించేందుకు డిఎస్‌పి టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో రేపల్లెలో మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడం, చట్టపరమైన చర్యలు, శిక్షలు తదిర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి మురళీకృష్ణ, సిఐ నజీర్ బేగ్ మరియు స్పెషల్ ఎంపవర్మెంట్ బ్యూరో ఎస్ఐ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్స్, వైద్య





పోలీసుల ఆధ్వర్యంలో పంగులూరులో విద్యార్థుల మానవహారం.. రేపల్లెలో ర్యాలీ

విద్యార్థులు, వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, మహిళా పోలీసులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

కారంచేడు: ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు కారంచేడు పోలీసులు మండలంలోని స్వర్ణ గ్రామంలో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి కారంచేడు ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సెంటర్లో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో మాదకద్రవ్యాలు వాడకం వల్ల ప్రజలకు వచ్చే అనర్థాలు వివరించారు. అలాగే మత్తు పదార్థాలు వాడటం వల్ల యువత నిర్వీర్యం అయిపోయి ఫలితంగా తన కుటుంబానికి, దేశానికి నష్టం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో విద్యార్థుల చేత, స్థానిక మహిళల చేత, గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల గురించి సమాచారం అందించేవారు 100 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎవరైనా వినియోగించినా, అమ్మినా నేరమని, వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

నిజాంపట్నం: యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నిజాంపట్నం ఎస్ఐ ఎస్ రమేష్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ఎస్ఐ రమేష్ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు అలవాటుపడిన వారు తాము ఏమీ చేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి, విచక్షణ కోల్పోయి, తల్లిదండ్రులను ఎదిరిస్తూ, ప్రేమ పేరుతో బాలికలను వేధిస్తూ, పోక్సో కేసుల్లో నేరస్థులుగా మారుతున్నారని వివరించారు. మాదక ద్రవ్యాల వైపు యువత ఎవ్వరూ ఆకర్షితులు కావద్దని, లక్ష్య సాధనకు కృషి చేసి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దంకి: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా హెల్ప్ టిఐ అద్దంకి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి అద్దంకి, పోలీసు సిబ్బంది విద్యార్థులతో, నగర పౌరులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగ్లా రోడ్డులో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అద్దంకి సిఐ ఉమేష్ మాట్లాడుతూ ప్రజలు డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. హెల్ప్ పిడి బివి సాగర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పిల్లల ముందే మత్తు పదార్థాలను వినియోగించడం డ్రగ్స్ తీసుకోవడానికి ఒక కారణమని అన్నారు. పలు జాతీయ సర్వేల ప్రకారం మత్తు పదార్థాలు సేవించే వారిలో 25 శాతం మందిలో ఆత్మహత్య ఆలోచనలు కలుగుతాయని అన్నారు. తదనంతరం అద్దంకి రాయల్ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అద్దంకి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డి శరత్ కుమార్ మాట్లాడుతూ యువత అతి చిన్న వయసులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడి అనారోగ్య పాలయి తమ దగ్గరకు వచ్చినప్పుడు వారి దయనీయ పరిస్థితి చూసి చాలా బాధ కలుగుతుందని అన్నారు. అతి చిన్న వయసులోనే మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల సంబంధిత గుండె, కాలేయం, ఊపిరితిత్తుల సమస్యలతో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యువత ఈ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ రమేష్, రాయల్ కాలేజీ ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పి శ్రీనివాసరావు, మేనేజర్ రాఘవ, హెల్ప్ టిఏ అద్దంకి ఓవర్ డబ్ల్యూ కే కరుణ, పీఈలు రాధ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా సోమవారం మేదరమెట్లలో విద్యార్థులతో పాటు పోలీస్ సిబ్బంది ర్యాలీని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. బ్రౌన్ షుగర్, కొకైన్, గంజాయి, గుట్కా వంటి నిషేధపు వస్తువులను ఎవరూ వాడ రాదని, ఇవి అనేక రుగ్మతలకు దారి తీస్తాయని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. కాబట్టి ఎవరూ కూడా వీటిని వాడరాదని మేదరమెట్ల, కొరిశపాడు ఎస్ఐలు నాగశివారెడ్డి, జీవి చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు సచివాలయ సిబ్బంది, ఆటో డ్రైవర్స్, ఫోర్ వీల్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణ ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో రేపల్లె పట్టణ ఫ్యామిలీ వెల్ఫేర్ మెడికల్ ఆఫీసర్ ఎస్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు, రేపల్లె పట్టణ ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణం పరిధిలో ఆశా వర్కర్స్ కింది వరకు వెళ్లి అనేక ఆరోగ్య సేవలు చేస్తున్నారు, కానీ ఓల్డ్ టౌన్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఈ కాలంలో కొత్తగా వచ్చినా మెడికల్ ఆఫీసర్ ఒత్తిడి వల్ల వస్తున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని రేపల్లె పట్టణ ఫ్యామిలీ వెల్ఫేర్ మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. రేపల్లెలో 3 అర్బన్ హెల్త్ సెంటర్స్ ఉంటే కేవలం ఓల్డ్ టౌన్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఆశా వర్కర్స్ గర్భిణులకు అందించే సేవలు, ఇతర సర్వేలు చేస్తున్నప్పటికీ ఆశా వర్కర్స్‌కు సంబంధం లేని పనులు అప్పుజెప్పడం సరికాదన్నారు. ప్రతిరోజూ జనరల్ ఒపి ఐదుగురిని వెంటపెట్టుకొని తీసుకురావాలని, ఫోన్ చేసిన వెంటనే ఇతర పనుల్లో, ఫీల్డ్‌లో ఉన్నప్పటికీ అర్బన్ హెల్త్ సెంటర్‌కి వచ్చి తనకి కనపడాలని, గర్భిణులను సంరక్షించే పనుల్లో ఉండి నడిచి రావటం ఆలస్యం అయితే కోపంగా మాట్లాడటం వంటివి జరుగుతున్నాయన్నారు. ఈమధ్య కాలంలో 2 ఆశ వర్కర్స్‌కు ఆకారణంగా మెమోలు ఇచ్చారు. కావున ఓల్డ్ టౌన్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఆశ వర్కర్స్‌కు వస్తున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేసి పని ఒత్తిడి తగ్గించాలని అన్నారు. అతి తక్కువ వేతనాలతో చిరు ఉద్యోగులుగా కష్టపడి పనిచేస్తున్నా ఆశ వర్కర్స్‌కి రేపల్లె పట్టణంలో ఎప్పుడు ఇలా ఉద్దేశపూర్వకంగా మెమోలు ఇవ్వలేదని అన్నారు. అలానే పట్టణ జనాభా ప్రకారం ఆశ వర్కర్స్ నీ అదనంగా కొత్తవాళ్లను అపాయింట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణం ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు టి బుజ్జి ఇతర ఆశా వర్కర్స్ పావని, ఎస్తేర్ రాణి, మహాలక్ష్మి, జ్యోతి, కీర్తి, గులాబీ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్లు

పుట్టినరోజు వేడుకల్లో కృష్ణ చైతన్య

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని అడవిపాలెం గ్రామంలో సోమవారం వైసీపీ నాయకులు ఆకుల గోవిందయ్య మనుమడు ఆకుల రుద్ర మొదటి పుట్టినరోజు వేడుకలలో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య ఆకుల రుద్రకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి, వెల్లలచెరువు సొసైటీ అధ్యక్షులు చింతా శ్రీధర్‌బాబు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, బలుపునూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-అద్దంకి

అనుమతి కలిగిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు జరపాలని అద్దంకి సబ్ డివిజన్ ఏడిఏ కే ధనరాజ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి కొత్రపాటి వెంకటకృష్ణతో కలిసి తనిఖీ నిర్వహించారు. రైతులకి తప్పనిసరిగా బిల్ ఇవ్వాలని, బిల్‌లో లాట్ నంబర్, కంపెనీ పేరు, విత్తన రకం తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే 420 కేసులు బుక్ చేసి లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి కొత్రపాటి వెంకటకృష్ణ షాపులలో విత్తనాలను మొలక శాతం పరీక్ష కోసం నమూనాలు సేకరించారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ధర్నాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఏడు వారాల నుంచి కార్మికులకు రావలసిన వేతన బకాయిలు రాకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఉపాధి కార్మికులకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని, గతంలో వలెనే మేట్ల విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళ, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కూడా ఉపాధి పథకాన్ని వర్తింపజేయాలని కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు రోజుకు 600 రూపాయలు ఉండేలా చూడాలని కోరారు. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా డిలీట్ అయిన జాబ్ కార్డులను పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు జి వెంకట్రావు, ఎం కిషోర్ ఎం రమేష్ టీ నాగూర్ హనుమయ్య పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని పలువురు జీవితాలను కాపాడాలని ఎస్సై కె.వి కొండారెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రపంచ యాంటీ డ్రగ్ డే సందర్భంగా సోమవారం చెరుకుపల్లి లోని పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను ర్యాలీలు నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు, దుర అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని వివిధ మండలాలలో నెలకొన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా జడ్పీటిసి సభ్యులతో ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జడ్పీటిసి సభ్యుడు చెప్పిన సమస్యలను నోటు చేసుకొని వీటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ తమతో మొదటిసారిగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించటం పట్ల జడ్పీటిసిలు సంతోషం వ్యక్తం చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల జడ్పీటిసి, త్రిపురాంతకం జడ్పీటిసిలతో పాటు పలువురు జడ్పీటిసిలు గ్రామాలలో పెండింగ్ సమస్యలను జడ్పీ ఛైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. కొందరు జడ్పీటిసిలు జడ్పీ హైస్కూళ్ళకు కాంపౌండ్ వాల్స్ లేవని నిర్మించాలని, తాగునీటి సమస్య ఉన్న చోట బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. మరికొందరు జడ్పీటిసిలు నిర్మాణంలో ఉన్న పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నిధులు కేటాయించాలని కోరారు. జడ్పీటిసి భవనాలపై కోర్టులో కేసు ఉందని, కేసు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. స్పందించిన జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వివిధ మండలాలలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి, జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు

- ప్రకాశం ఎస్పీ మలికగర్గ్ - మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ మలికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని ప్రకాశం ఎస్‌పి మలికగర్గ్ ప్రజలకు సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీస్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో క్విజ్, నారాయణ, హర్షిణి మరియు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థుల పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ గారు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఎస్ఇబి ఇఎస్ ఎ.ఆవులయ్య, ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, డిఎస్‌బి డీఎస్పీ బి.మరియాదాసు, ఏఆర్ డిఎస్‌పి వెంకటేశ్వరరావు, ఎస్ఇబి అధికారులు యం. సుధీర్‌బాబు, ఎస్ఇబి ట్రైనీ డిఎస్పీ సుబ్రహ్మణ్యం, సిఐలు ఆర్.రాంబాబు, రంగనాథ్, వంశీధర్, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు, ఎస్ఐబి సిఐలు లత, ఐటి కోర్ ఎస్సై కె.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేస్తుంటే

ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయి

మంత్రి సురేష్



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం కషి చేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజలకు అభివద్ధి, సంక్షేమ ఫలాలు అందడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. పుల్లలచెరువు మండలం సుద్దకురవ తాండాలో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రూ.10 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, సర్పంచ్ బి వెంకటేశ్వర్లు నాయక్, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, తహశీల్దార్ దాసు, ఏడీఏ నీరజ, ఎంఈవో శామ్యూల్ జాన్, ఇంచార్జి ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ బాలునాయక్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

ప్రతి పేద కుటుంబానికీ భరోసా

'గడపగడపకూ..'లో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా నిస్తూ పాలన సాగిస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 165వ రోజు మండలంలోని దరిమడుగు గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులు భారీ ఏర్పాట్లతో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆ గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి జవ్వాజి వెంకటరంగారెడ్డి, మాజీ ఎంపిటిసి బట్టగిరి తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి కె.పేతురు, వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్ల్స్ కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయండి

జేసికి ఎస్ఎఫ్ఐ నేతల వినతి



జేసీతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పొదిలి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న 100 మంది బాలికలకు ప్రభుత్వ వసతి గహాన్ని ఏర్పాటు చేయాలని జెసి కె.శ్రీనివాసులును ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు కోరారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమంలో 100 మంది విద్యార్థినుల సంతకాలతో కూడిన అర్జీని జెసికి ఎస్ఎఫ్ఐ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ పొదిలిలో కళాశాల బాలికల కోసం ప్రభుత్వ వసతిగహం లేక వారు చదువుకు దూరమవుతున్నారన్నారు. ప్రతి రోజు ఇంటి నుండి కాలేజీకి ప్రయాణం చేయడం సమస్యలకు దారితీస్తుందనే కారణంతో తల్లిదండ్రులు అర్ధాంతరంగా పిల్లల చదువులు ఆపేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ ప్రాంతంలో బాలికల విద్య కోసం కాలేజీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో నగర అధ్యక్షులు శశాంత్, ఉపాధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

కనుమళ్లలో డక్ హ్యాచరీ ప్రారంభం



డక్ హ్యాచరీని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని కనుమళ్లలో రూ.కోటి 22 లక్షలతో 11 డక్ హ్యాచరీ యూనిట్లను నెలకొల్పారు. ఈ యూనిట్లను సెర్ప్ సిఇఒ ఇంతియాజ్, కలెక్టర్ ఎస్.దినేష్‌కుమార్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఇంతియాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి యూనిట్లు నెలకొల్పడం ద్వారా గ్రామాల్లో ఉన్న మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని వివరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు మహిళలు బ్యాంకుకి వెళితే పిలిచి కుర్చోబెట్టి లోన్లు ఇస్తున్నారని వివరించారు. ఇలాంటి బాతు యూనిట్లు అన్నిచోట్లా వచ్చే విధంగా చూడాలని వివరించారు. ఇలాంటి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్హీలను ఇక్కడకు తీసుకొచ్చి చూపించాలని వివరించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వరికూటి అశోక్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ బాబూరావు, స్త్రీ నిధి ఎండీ వి.నాంచారయ్య, ఎంపీపీ కట్ట శోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్.ఉషా, ఎండిఒ షేక్ జమీఉల్లా, ఎస్ఐ శ్రీరామ్, ఎల్‌డిఎం అబ్దుల్ రహీం, సర్పంచ్ మలినేని ఇందిరా పాల్గొన్నారు.



కలెక్టర్‌కు కలుషిత నీటిని చూపిస్తున్న యువకులు

కనుమళ్ల చెరువును కాపాడండి..

కలెక్టర్‌కు యువకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని కనుమళ్ల చెరువును కాపాడాలని కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్‌ను సోమవారం గ్రామ యువకులు కోరారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా గ్రామంలోని యువత తమ గ్రామంలో చెరువును కాపాడాలని ఫ్లకార్డులు పట్టుకొని రోడ్డు మీదకు వచ్చారు. ముందుగా ఎస్ఐ టి.శ్రీరామ్ ఆ యువతతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. యువకులు మురుగు నీటిని బాటిల్‌లో పట్టుకొని కలెక్టర్‌కు చూపించారు. మురుగునీరు నుంచి తమ చెరువును కాపాడాలని వేడుకున్నారు. స్పందించిన కలెక్టర్ తహశీల్దార్ సిహెచ్.ఉషాని పిలిచి.. ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు.

విద్యారంగాన్ని ధ్వంసం చేశారు..

పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ విమర్శ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్ల కాకముందే పాఠశాల విద్యారంగాన్ని ధ్వంసం చేశారని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ విమర్శించారు. నాడు-నేడు అంటూ ఒక పక్క పాఠశాలకు రంగులు వేస్తూ, మరొకవైపు వాటి మూసివేతకు కారణం అవుతున్నారన్నారు. పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జె.వెంకటేష్, ఒంగోలు నగర అధ్యక్షుడు కోటయ్య, నాయకులు వేణుగోపాల్, వెంకటాద్రి, కిషోర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పశుసంవర్ధక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులును డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు యానిమల్ హస్బండరీ అసిస్టెంట్ (ఏహెచ్ఏ) ఆధ్వర్యంలో వెటర్నరీ అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో జెసికి కలిసి వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఫ్ బాబు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న 4,765 అనిమల్ హస్బండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ లో పశు సంవర్ధక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని పశువుల హాస్పిటల్ వద్ద జరిగిన ధర్నాలో డివైఎఫ్ఐ నాయకులు, అభ్యర్థులు అరెస్ట్ చేయడాన్ని ప్రకాశం జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.కిరణ్, వై.దానియేలు పాల్గొన్నారు.